మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

డిసెంబరు, 2023 సంపుటి 13 , సంచిక 7

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

Merry CHRISTMAS & HAPPY NEW YEAR




ASBL
LOFT
YOUR WORLD
WITHIN REACH
THE PERFECT DESTINATION FOR YOUR IDEAL LIFESTYLE
20+
IT Parks
6+
Hospitals
8+
International Schools
Sarath City Mall
HITEC CITY
TCS
ISB Circle
DLF
IIIT
ISB
AIG Hospitals
Raheja Mindspace
Infosys
Microsoft
Gachibowli Circle
IKEA
Q City
Wipro
Inorbit Mall
ICICI
Wipro Circle
Durgam Cheruvu
Sheraton
Amazon
Waverock SEZ
Care Hospital
Continental Hospital
RAIDURGAM
Stories Mall
Keystone International School
Oakridge International School
Khajaguda Circle
Trumpet Junction
ASBL Spectra
DPS
Nanakramguda Tollbooth
ASBL Lakeside
Movie Towers
Ashoka Liviano
Kokapet Lake
GAR Amazon
NEOPOLIS
The Summit
ASBL SPIRE
GAR SEZ Tower 13 & 14
Avatar Junction
STARTING AT
₹1.76 Cr
Golkonda Resorts
Global Edge School
Rockwell International School
Narsingi Circle
Gandipet Lake
5 mins from
ORR, ISB Road & Wipro Circle
10 mins from
Hitec City
15 mins from
Raidurg Metro Station
30 mins from
Airport
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI.నెట్

The Global Digital Telugu News Paper for NRI's

డిసెంబరు, 2023 సంపుటి 13 , సంచిక 7

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

Merry CHRISTMAS & HAPPY NEW YEAR















తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 3వ పేజీలో...



TANA — Telugu Association of North America, Inc. — Our Youth are Our Heritage — Est. 1977 — www.tana.org

TANA FOUNDATION



తానా ఎన్నికల్లో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు 7వ పేజీలో...



గ్యారంటీల్లో రెండు పూర్తి.. 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తాం 6వ పేజీలో...




టీటీఏ సేవాడేస్ కార్యక్రమాలు 8వ పేజీలో...



టాలీవుడ్‌లో సంక్రాంతి విజేత ఎవరో? 10వ పేజీలో...

# తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మధ్యాహ్నం 1.04 గంటలకు ఎల్బీ స్టేడియంలో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత. ఆయనతోపా మరో 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు కొత్త మంత్రులతో అల్ఫాబెటికల్ ఆర్డర్ లో ఒక్కొక్కరితో గవర్నర్ తమిళి సై ప్రమాణ స్వీకారం చేయించారు.. ముందుగా భట్టి, ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆపై మిగిలిన మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు..ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీదర్ ఉన్నారు. కాగా, భట్టి విక్రమార్క్ ను ఉప ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది.

**ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుముల రేవంత్ రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారెంటీలపై చేశారు. ఆరు గ్యారెంటీల ఫైలుపై సంతకం చేసిన అనంతరం రెండో సంతకం దివ్యాంగురాలు రజిని నియామక పత్రంపై రెండో సంతకం చేశారు. ఎల్బీనగర్ లో నిర్వహించిన సభలో ముందుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తొలి సంతకం ఆరు గ్యారెంటీలపైనే చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.

**మహాలక్ష్మి పథకం..**

మహిళకు ప్రతి నెలా రూ. 2500 తోపాటు.. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా దీనిని రూపొందించారు.

**రైతు భరోసా..**

ముఖ్యంగా రైతులకు లబ్ధి చేకూర్చేందుకు రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా రూ. 15,000, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12,000 తమ ఖాతాల్లో జమ చేసేలా గ్యారెంటీని ఏర్పాటు చేసింది. దీంతో పాటూ వరి పంటకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించింది.

**గృహజ్యోతి పథకం..**

తెలంగాణ కోసం పోరాడిన వారికి 200 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. అలాగే 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం..**

ఇళ్లు నిర్మించుకుంటామనే ప్రతి పేదవాడికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు తెలిపారు.

**యువ వికాసం..**

యువతీ, యువకులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. విద్యార్థులకు రూ. 5 లక్షలతో విద్యా భరోసా కార్డు అందజేస్తామన్నారు. దీని ద్వారా కళాశాల విద్య పూర్తి చేసిన యువతకు రూ. 5 లక్షలు ఇస్తామని ప్రకటించారు. యువ వికాసం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజులు చెల్లించనున్నారు. అదే విధంగా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికలు రచిస్తామన్నారు. ఈ ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు.

తెలంగాణ కాంగ్రెస్ పాలనలో తొలి ఉద్యోగం రజినీ అనే యువతికి దక్కింది. తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి రెండో సంతకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. తొలి ఉద్యోగం రజినీకి ఇస్తాం అని స్వయంగా ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి.. సీఎంగా ప్రమాణం చేయగానే రజినీకి ఉద్యోగ నియామక పత్రంపై సంతాకం చేశారు.

రేవంత్ సర్కార్ లో మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవే రేవంత్ రెడ్డి సర్కార్‌లో 11 మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.. వారందరికీ ముఖ్యమంత్రి రేవంత్ **మిగతా 6వ పేజీలో**




From the House of RADHEY
Hyderabad's Fastest Growing Neighbourhood!
VELIMELA, KOLLUR
Take The Early Investment Advantage Today!
Introducing
Hyderabad's First
Kid-venture Homes
With 1,50,000 Sft Stilt - Amenities
RADHEY skye
10 Acres | 7 Towers
DS+23 Floors | 1325 - 2610 Sft
50,000 sft Clubhouse
9513 08 08 08
114
Experience Luxury
4&5 BHK Villas with
a Private Backyard
RAAGA
28 Acres | 292 Villas
Size: 220-800 Sqyds
Built-up Area: 3,756-6,500 Sft
50,000 Sft Luxurious Clubhouse
9100 76 76 76
RADHEY
GROUP
BUILT ON TRUST
Email: info@radheyconstructions.com
Office Address: Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.
scan for
offical website

మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:13 December: 2023 Issue: 7

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

**4వ పేజీ తరువాయి** శాఖలను కేటాయించారు.. **ముఖ్యమంత్రి ఎం రేవంత్ రెడ్డి:** లా అండ్ ఆర్డర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అన్ని ఇతర కేటాయించని పోర్ట్‌ఫోలియోలు, **– ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క:** ఫైనాన్స్, ప్లానింగ్ అండ్ ఎనర్జీ, **– ఉత్తమ్ కుమార్ రెడ్డి** – నీటిపారుదల, ఆహారం మరియు పౌర సరఫరాలు, – **సి.దామోదర్ రాజనరసింహ :** ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాలు – **కొండా సురేఖ** – పర్యావరణ, అటవీ మరియు దేవాదాయ శాఖలు, – **దనసరి అనసూయ:** పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో సహా) మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖలు **– పొన్నం ప్రభాకర్ :** రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమం – **జూపల్లి కృష్ణారావు:** ప్రొహిబిషన్, ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ – **తుమ్మల నాగేశ్వరరావు:** వ్యవసాయం, మార్కెటింగ్, సహకారం, అలాగే చేనేత, వస్త్రాలు **– దుద్దిళ్ల శ్రీధర్ బాబు :** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇండస్ట్రీస్ మరియు కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ పోర్ట్‌ఫోలియోలు **– పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:** రెవెన్యూ, హౌసింగ్‌తో పాటు సమాచార, పౌరసంబంధాల శాఖలు, **– కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :** రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ. పదేళ్ల విరామం తర్వాత తిరిగి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ కొలువుదీరింది.. రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లి 64 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.. ఎల్ బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మందితో గవర్నర్ తమిళి సై ప్రమాణ స్వీకారం చేయించారు.. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్స వానికి కాంగ్రెస్‌కు చెందిన అతిరత మహారధులం దరూ హాజరయ్యారు. ఇండియా కూటమి చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల శాఖ మంత్రి మాణిక్ రావు థాక్రేతో పాటు ఆ పార్టీకి చెందిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం హాజరయ్యారు.




# గ్యారంటీల్లో రెండు పూర్తి.. 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తాం : సీఎం రేవంత్

అసెంబ్లీ ఎన్నికల ముందు తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మీ పథకాన్ని, ఆరోగ్య శ్రీ లిమిట్‌ను రూ.10 లక్షలకు పెంచుతూ మరో స్కీమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శ్రీ కొత్త పోస్టర్‌తో పాటు జీరో ఛార్జ్ టికెట్‌ను మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజు అని అన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని, తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి నాది తెలంగాణ అని చెప్పే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని అన్నారు. ఇక్కడి ప్రజల కోసమే సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారని, వీటిలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. మహిళలు నేటి నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతికుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, అధికారులు పాల్గన్నారు.










# దుబాయ్‌లో ప్రధాని మోదీ ప్రతిపాదన భారత్‌లో కాప్ - 33 సదస్సు

ప్రపంచస్థాయిలో వాతావరణ పరిరక్షణకు అన్ని దేశాలు కలిసికట్టుగా వ్యవహరించాలి. గణనీయ రీతిలో కార్బన్ ఉద్గారాల కట్టడికి చర్యలు తీసుకోవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారు. దుబాయ్ వేదికగా ఆరంభమైన పర్యావరణ ప్రపంచ స్థాయి సదస్సు కాప్ 28లో ఆయన ప్రసంగించారు. కేవలం ఆషామాషీగా లేదా నామమాత్రంగా గ్లోబల్ వ్యర్థాల కట్టడికి దిగితే సరిపోదని, తులనాత్మక గణనీయ స్థాయిలో తగు విధంగా నియంత్రణ చర్యలకు దిగాల్సి ఉంటుందని ప్రధాని స్పష్టం చేశారు. వ్యర్థాల కట్టడి విషయంలో భారతదేశం ఇతర దేశాలకు ఆదర్శంగా ఉంటుందని, గణాంకాలే ఈ విషయం స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

భారతదేశ జనాభా ప్రపంచ జనాభాతో పోలిస్తే 17 శాతం ఉంది. అయితే వ్యర్థాల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే కేవలం 4 శాతం కార్బన్ ఉద్గారాలే వెలువడుతున్నాయని వివరించారు. భారతదేశంలో ప్రజల ప్రాతినిధ్యంతో గ్రీన్ క్రెడిట్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రమేయం ద్వారా పర్యావరణ స్థిరీకరణకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధాని వివరించారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో భారతదేశ చర్యలకు కట్టుబడుతూ ఉంటామని తెలిపిన ప్రధాని 2028లో జరిగే కాప్ సదస్సు లేదా కాప్ 33 ఇండియాలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపాదించారు. కాప్ 28లో భాగంగా ఇక్కడ వివిధ దేశాధినేతల ఉన్నత స్థాయి ప్రాతినిధ్యపు భేటీలో ప్రధాని మాట్లాడారు.





# యశస్వినిరెడ్డి సంచలన విజయం



తెలంగాణ ఎన్నికల్లో జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 26 ఏళ్ల మామిడాల యశస్వినిరెడ్డి అనూహ్యంగా బరిలో నిలిచి విజేతగా నిలిచారు. తన సమీప ప్రత్యర్థి, భారాస అభ్యర్థి, ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆమె ఓడించి సంచలనం సృష్టించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎంపికైన అతి పిన్న వయస్కురాలిగా ఆమె నిలిచారు. ఎర్రబెల్లి దయాకర్ రావు పై 47,132 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. 1997లో నాగర్‌కర్నూల్‌జిల్లా వంగూరు మండలం దిండిచింతపల్లిలో జన్మించిన యశస్విని రెడ్డి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెంకు చెందిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కొడుకు రాజారాంమోహన్ రెడ్డిని పెండ్లి చేసుకున్నారు. 2018లో ఇంజినీరింగ్ (ఈసీఈ) పూర్తి చేసిన ఆమె కాలిఫోర్నియాలోని తన కుటుంబ రియల్ ఎస్టేట్, ప్రాపర్టీ కంపెనీ అయిన రాజ్ ప్రాపర్టీస్‌లో ఉద్యోగం చేశారు. తరువాత ఇండియా వచ్చేశారు.

వాస్తవానికి పాలకుర్తి అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తొలుత వేరే అభ్యర్థిని ప్రకటించింది. ఎన్నికలకు కొద్దిరోజుల ముందు విదేశాల నుంచి వచ్చిన హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. అయితే భారత పౌరసత్వం కోసం ఆమె చేసుకున్న దరఖాస్తు ముందుకు కదలకపోవడంతో ఆమె పోటీ నుంచి తప్పుకొన్నారు. దీంతో ఆమె తన స్థానంలో కోడలు యశస్వినికి అవకాశమివ్వాలని కోరడంతో కాంగ్రెస్ అధిష్ఠానం అంగీకరించి ఆమెకు టికెట్ ఇచ్చింది. దయాకరరావుపై కాంగ్రెస్ అభ్యర్థి యశశ్వినిరెడ్డి 46,402ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొదటి రౌండ్ నుంచి మెజారిటీతో యశస్విని రెడ్డి సత్తా చాటారు. 46,402 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు 40 ఏళ్ల రాజకీయ చరిత్రకు పాలకుర్తి ప్రజలు స్వస్తి పలికారని అన్నారు.

# తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ సేవాడేస్ కార్యక్రమాలు : టిటిఎ




తెలుగు కళల తోట తెలంగాణ సేవల కోట అనే నినాదంతో 2015 లో తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ స్థాపించబడినది. తెలంగాణ తరుపున విదేశాలలో ఏర్పడిన మొట్టమొదటి సాంస్కృతిక సంస్థ తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్. పైళ్ల మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో 2015లో మొదలై , ప్రస్తుత ప్రసిడెంట్ కంచరకుంట్ల వంశీ గారి ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవాకార్యక్రమాలతో దూసుకుపోతున్న తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ తెలుగు రాష్ట్రాలలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే సేవ డేస్ కార్యక్రమాన్ని ఈసంవత్సరం కూడా నిర్వహించ తలపెట్టింది . ఈ కార్యక్రమంలో విద్య ద్వారా ఉపాధి మార్గాలు ,వ్యాపార వృద్ధితో ఆర్థిక వనరుల అభివృద్ధి ,ఆధ్యాత్మిక ,ధార్మిక ,సాంస్కృతిక ,జాబ్ ఓరియెంటెడ్ ,ఉపాధి కల్పన,యూత్ ,మహిళా సాధికారత కోసం చేసే అవేర్నెస్ కార్యక్రమాలు ఉంటాయని టీటీఎ నాయకులు తెలిపారు . ఈ కార్యక్రమాలు







ముఖ్యంగా తెలంగాణ అంతటా హైదరాబాద్ ,అచ్చంపేట ,నల్గొండ దేవరకొండ,బోనగిరి ,సిద్ధిపేట ,వికారాబాద్ ,యాదగిరిగుట్ట లలో ఉంటాయని తెలిపారు .. ఈనెల 10వ తేదినుండి 23వ తేదీ వరకు ఉన్న కార్యక్రమాలకు తెలంగాణ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రసిడెంట్ వంశిరెడ్డి ప్రజలను కోరారు.

ఈనెల 10 వ తారీకున హైదరాబాద్ లో నిర్వహించే మెడికల్ క్యాంపుతో తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ సేవాడేస్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతిరోజూ ఒక




ప్రత్యేక కార్యక్రమాన్ని తెలంగాణ లోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు 12వ తేదీన టి హబ్ లో టెక్నాలజీ పై అవగాహనా కార్యక్రమం,16వ తేదీన నక్లెస్ రోడ్ లో 5K RUN హెల్త్ పై అవగాహనా కోసం నిర్వహిస్తున్నట్లు, 17న వికారాబాద్ లో కృత్రిమ అవయవాల పంపిణీ, 18 న వరంగల్ లో మెగా జాబ్ మేళా చివరగా 23 తేదీన రవీంద్రభారతిలో సేవాడేస్ ముగింపు కార్యక్రమం గ్రాండ్ ఫినాలే లో భాగంగా లైవ్ మ్యూజికల్ నైట్ లో ప్రముఖ యాంకర్ శ్యామల మరియు సింగర్స్ సాకేత్ ,మధుప్రియ తొపాటు వివిధ మిమిక్రి ,జానపద కళాకారులతో జానపద ,వెస్ట్రన్ నృత్యాలు మరియు గీతాలతో సభ అట్టహసంగా పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.

తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ “ మెగా కన్వెన్షన్ ““‘మే 2024న సీటెల్‌లో జరుగనున్న నేపథ్యములో ఈ కార్యక్రమాలను ముందుగా తెలంగాణ అంతటా నిర్వహించ నున్నట్లు తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రసిడెంట్ కంచరకుంట్ల వంశీ రెడ్డి తెలిపారు ...

సేవాడేస్ కార్యక్రమానికి Advisory consul chair - Vijay-pal reddy, Co-chair - Mohan Patlolla, Member: bharat Madadi గారు, కోఆర్డినేటర్ గా సురేష్ రెడ్డి వెంకన్నగారి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గా డా డి. ద్వారకనాథ రెడ్డి గారు, కో – కోర్డినేటర్ గా దుర్గా ప్రసాద్ సెలోజ్ గారు ,ఫౌండేషన్ సర్వీస్ చైర్ గా సంతోష్ గంటారం గారు ,ఇంటెర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ గా ప్రసాద్ కునారపుగారు, హెల్త్ అండ్ వెల్నెస్ అడ్వైసర్ గా జ్యోతిరెడ్డి దూదిపల గారు ,నర్సింహా పెరుక గారు కమ్యూనిటీ సర్వీసెస్ చైర్‌గా, ప్రసిడెంట్ గా కంచరకుంట్ల వంశిరెడ్డి గారు మరియు ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా నవీన్ రెడ్డి మలిపెద్దిగారు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# తానా ఎన్నికల్లో ప్రచారం ముమ్మరం చేసిన అభ్యర్థులు




నరేన్ వర్గం నుంచి బోర్డ్ డైరెక్టర్ల పదవులకు శ్రీనివాస్ లావు, రవి పొట్లూరి, మల్లిఖార్జున వేమన పోటీ పడుతున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధించి కార్యదర్శి పదవికి రాజా కసుకుర్తి, ట్రెజరర్ పదవికి భరత్ మద్దినేని, జాయింట్ సెక్రటరీ పదవికి వెంకట్ కోగంటి, జాయింట్ ట్రెజరర్ పదవికి సునీల్ పంత్ర, కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి లోకేష్ కొణిదెల, కల్చరల్ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి డా. ఉమ ఆర్ కటికి, ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ పదవికి సోహ్ని అయినాల, కౌన్సిలర్ ఎట్ లార్జ్ పదవికి సతీష్ కొమ్మన, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పదవికి టాగూర్ మల్లినేని, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పదవికి నాగ పంచుమర్తి పోటీ పడుతున్నారు. ఫౌండేషన్ ట్రస్టీ పదవులకు రామకృష్ణ చౌదరి అల్లు, భక్త బల్లా, శ్రీనివాస్ కూకట్ల, రాజాసూరపనేని, శ్రీనివాస్ ఎండూరి, శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి (డోనర్ క్యాటగిరీ), విక్రమ్ ఇందుకూరి (డోనర్ క్యాటగిరీ) పోటీ పడుతున్నారు.




నిరంజన్ వర్గం నుంచి బోర్డ్ డైరెక్టర్ల పదవులకు వెంకటరమణ యార్లగడ్డ, శిరీష తూనుగుంట్ల, శ్రీనివాస్ ఉయ్యూరు పోటీ పడుతున్నారు. అశోక్ బాబు కొల్లా కార్యదర్శి పదవికి, మురళీ తాళ్ళూరి ట్రెజరర్ పదవికి, వంశీ వాసిరెడ్డి జాయింట్ సెక్రటరీ పదవికి, శశాంక్ యార్లగడ్డ జాయింట్ ట్రెజరర్ పదవికి, రజని ఆకురాతి కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి, రజనీకాంత్ కాకర్ల కల్చరల్ సర్వీస్ కో ఆర్డినేటర్ పదవికి, మాధురి ఏలూరి ఉమెన్స్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ పదవికి, ప్రదీప్ గడ్డం కౌన్సిలర్ ఎట్ లార్జ్ పదవికి, శ్రీధర్ కుమార్ కొమ్మాలపాటి (బాబి) ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పదవికి, శ్రీరామ్ ఆలోకం స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ పదవికి పోటీ పడుతున్నారు. ఫౌండేషన్ ట్రస్టీ పదవులకు రవి సామినేని, సత్యనారాయన మన్నె, సుమంత్ రామ్‌సెట్టి, నాగరాజు నలజుల, రవి కిరణ్ ముువ్వ పోటీ పడుతున్నారు. డోనర్ కేటగిరీలో సురేష్ పుట్టగుంట, శ్రీధర్ గొట్టిపాటి పోటీపడుతున్నారు.



# హాంకాంగ్‌లో కార్తిక వనభోజనాలు

హాంకాంగ్ తెలుగు సమాఖ్య తమ వార్షిక పిక్నిక్, కార్తీక మాసం 'వనభోజనం' హాంకాంగ్‌లోని అతిపెద్ద కంట్రీ పార్కులలో ఒకటైన ట్యాన్ మున్ కంట్రీ పార్క్‌లో జరుపుకున్నారు. సభ్యులు ఎంతో ఆనందంగా నీలి ఆకాశం క్రింద మరియు పార్క్ సహజ ఆవాసాలతో అందమైన పచ్చదనం మధ్య వారు సరదాగా ఆటలు ఆడారు మరియు రుచికరమైన భోజనాన్ని ఆస్వాదించారు. ప్రతి సంవత్సరం, సభ్యులందరూ ఒకరినొకరు కలుసుకోవడానికి మరియు కనెక్ట్ అవ్వడానికి ఎదురుచూస్తున్నఆనంద సమయం అది. వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి జయపీసపాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తన సమర్ధవంతమైన బృందానికి మరియు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, హాంగ్ కాంగ్ లో ప్రజల ఆరోగ్య , ఆహ్లాదం మరియు శ్రేయస్సు కోసం అక్కడ వున్న కంట్రీ పార్క్ల గురించి , తాము వనభోజనం కోసం వచ్చిన పార్క్ గురించి కొన్ని విశేషాలను తెలిపారు. హాంకాంగ్ కేవలం ఆకాశహర్మ్యాలు మరియు రద్దీగా ఉండే వీధులు మాత్రమే కాదుబీ నగరంలో చాలా పచ్చటి ప్రదేశాలు ఉ న్నాయి, సుందరమైన ప్రదేశాలు, హైకింగ్ ట్రయల్స్, వన్యప్రాణులు, చారిత్రాత్మక ప్రదేశాలు మరియు అవుట్‌డోర్ అడ్వెంచర్ కోసం అంతులేని అవకాశాలు ఉన్నాయన్నారు.

# సింగపూర్‌లో కార్తిక వన భోజనాలు విజయవంతం




వాసవి క్లబ్ మెర్లియన్ సింగపూర్ ఆధ్వర్యంలో కార్తిక వన భోజనాల కార్యక్రమం ఇటీవల వైభవంగా జరిగింది. సింగపూర్‌లోని ఆర్యవైశ్యులందరూ తొలిసారి ఫోర్ట్ క్యానింగ్ పార్క్‌లోని ఓల్డ్ మ్యారీడ్ సోల్జర్స్ క్వార్టర్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 65 కుటుంబాలకు చెందిన 180 మంది భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. సింగపూర్ వాసవి క్లబ్ కమిటీ సభ్యులు సరితా విశ్వనాథ్ ఆధ్వర్యంలో సామూహిక పూజలు నిర్వహించారు. ముక్క ఇంద్రయ్య కుటుంబం రూపొందించిన శివలింగానికి పూజలు జరిపారు. ఈ సందర్భంగా అందరూ సామూహిక కార్తిక దీప సమర్పణ చేశారు. సింగపూర్ వాసవి క్లబ్ కమిటీ సభ్యులు ఫణేష్ ఆత్మూరి మాట్లాడుతూ కార్తిక మాస వైభవాన్ని, ప్రాముఖ్యతను వెల్లడించారు. కమిటీ అధ్యక్షుడు మురళి పబ్బతి, సీనియర్ సభ్యులు కిశోర్ ముక్క, కార్యదర్శి సుమన్ రాయల మాట్లాడుతూ సింగపూర్‌లోని ఆర్యవైశ్యులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు కైలా నాగరాజ్, కమిటీ సభ్యులు మురళి పబ్బతి, సుమన్ రాయల, కిషోర్ ముక్క, ఆనంద్ గందే, రాజా విశ్వనాథుల , ఫణేష్ అత్మూరి, అరుణ్ గొట్లూరు, మకేష్ భూపతి, వినయ్ బంటూర్, సరితా దేవి విశ్వనాథన్ మాట్లాడుతూ తమ కమిటీ గత పదేళ్లలో చేసిన పనులను వివరించారు. సీనియర్ సభ్యులు భాస్కర్ గుప్త, విక్రమ్ సంకిరెడ్డిపల్లి, గోపి కిషోర్ తమ అనుభూతులను గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మౌర్య కిషోర్, ఉమా మోనిష నాట్య ప్రదర్శన, రియా-ఇషా , తన్వి, మోనిష్క, జాశ్రీత నృత్య ప్రదర్శనలు అలరించాయి. కిశోరె శెట్టి సహకారంతో నిర్వహించిన ఫ్లాష్ మాబ్, సరద ఆట పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి శ్రీకాంత్ మున్నలూరి ఈవినింగ్ స్నాక్స్ స్పాన్సర్ చేశారు. సౌజి డేకర్స్, మెగా గ్రోసరీ మార్ట్, జీఆర్‌టీ జ్యూవెల్లర్స్ ప్రత్యేక బహుమతులు అందించాయి.

# శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్, వంశీ ఇంటర్నేషనల్ సంస్థల ఆధ్వర్యంలో

## చంద్రమోహన్‌కు నివాళులు




వంశీ ఇంటర్నేషనల్, శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్ సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాల మాధ్యమంగా ప్రముఖ నటుడు,ఇటీవలె స్వర్గస్తులైన చంద్రమోహన్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు, చంద్రమోహన్ కుటుంబసభ్యులు, వివిధ దేశాల తెలుగు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌తో 21 సినిమాలకు దర్శకత్వం వహించిన ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు,చంద్రమోహన్ మేనల్లుడు, ప్రముఖ సినీ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, కళాతపస్వి కె. విశ్వనాథ్ తనయుడు కాశీనాథుని నాగేంద్ర సహా పలువురు చంద్రమోహన్‌తో తమకున్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు అమెరికా నుంచి ప్రముఖ గాయని శారద ఆకునూరి, హైదరాబాదు నుంచి హాస్యబ్రహ్మ శంకర నారాయణ, ప్రముఖ రచయిత్రి కేవీ కృష్ణకుమారి,కువైట్ నుండి తెలుగు సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు సుధాకర్ కుదరవల్లి, సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య నుండి మల్లేష్, అనిల్ కడించర్ల, ఉమామహేశ్వరరావు, మలేషియా నుంచి సత్య దేవి మల్లుల తదితరులు పాల్గొని చంద్రమోహన్‌కు ఘన నివాళులు అర్పించారు.



# సింగపూర్‌లో దీపావళి కానుకల పంపిణీ

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) సభ్యులు సింగపూర్ ఇండియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ (సిండా) తరపున దీపావళి గూడీ బ్యాగ్లను సింగపూర్‌లోని భారతీయులకు పంపిణీ చేసింది. భారత దేశ మూలాలు ఉన్న ఆర్థికంగా వెనుకబడిన సింగపూర్ పౌరులకు సిండా వారు ప్రతీ సంవత్సరం దీపావళి పండుగ జరుపుకోవడానికి సహాయం చేస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది దీపావళి అలంకరణకు సంబందించిన సామాగ్రి తో పాటు కొన్ని తినుబండారాలు 120 డాలర్లు పండుగ ఖర్చుల నిమిత్తం అందజేసింది. సింగపూర్ ఇండియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ (సిండా) పిలుపు మేరకు ఈ సంవత్సరం ఒక వారం రోజుల పాటు, 05 నవంబర్ నుండి 11 నవంబర్ వరకు దీపావళి సామాగ్రిని పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) సభ్యులను సింగపూర్ ఇండియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్ బాబు, ఇతర సభ్యులు రావుల సుగుణాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంగళ విజయ మోహన్, పలిక ప్రణీష్, పెరుకు శివ రామ్ ప్రసాద్ మరియు ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ కుమార్ మొదలగు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలుడు గడప కౌశల్ చంద్ర ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో అభినందించదగిన విషయం అని సింగపూర్ ఇండియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు అన్నారు.

# శివపదం నృత్య ప్రదర్శన



ఇండోనేషియా బాలిలో కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ వంటి సంప్రదాయ నృత్యాలతో శివపదం గ్లోబల్ ఫ్యామిలికి చెందిన 45 మంది భారతీయ విద్యార్థులు ఆకట్టుకున్నారు. వాణి (నో యువర్ రూట్స్, యూ. ఎస్. ఏ.), దినేష్ కుమార్ (సంగమం అకాడమీ, ఇండియా) నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

డా.సామవేదం షణ్ముఖ శర్మ రచించిన శివపదం సాహిత్య పద్యాలతో పాటు త్యాగరాజు, అన్నమయ్య, మైసూర్ వాసుదేవాచార్యులు రచించిన సాహిత్యాలకు నృత్య ప్రదర్శన చేశారు. అలాగే శివాష్టకం, దుర్గా దేవిస్తోత్రం వంటి వేద స్తోత్రాలను అనేక నృత్య కళారూపాలలో ప్రదర్శించారు. మైత్రీమ్ భజత అనే గీతాన్ని కూడా అందమైన నృత్య రూపంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నవీన్ మేఘ్వాల్ (బాలిలోని ఐ.సి.సి.ఆర్ ఎస్.వి.సి.సి డైరెక్టర్), డైరెక్టర్: ప్రొఫెసర్ డా. ఐ వాయన్ అద్న్యానా ఇసి, డెన్‌పాసర్‌లతో పాటు పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# దుబాయ్ తెలుగు సంఘం నూతన కార్యవర్గం



దుబాయ్‌లో తెలుగువారికోసం ఏర్పడిన తెలుగు అసోసియేషన్-యూఏఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఇటీవల వైభవంగా జరిగింది. హైదరాబాద్‌కు చెందిన బాలు వివేకానంద చైర్మన్‌గా ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా సుదర్శన కటారు, అధ్యక్షుడిగా మసివుద్దీన్ మొహమ్మద్ వ్యవహరించనున్నారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్ వాడకొండ, మార్, వంగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు యెందూరి, అంతర్జాతీయ వ్యవహారాల విభాగ డైరెక్టర్‌గా సురేంద్రనాథ్ ధనేకుల,ఆంధ్రప్రదేశ్ సంక్షేమ కార్యక్రమాల విభాగ డైరెక్టర్‌గా శ్రీధర్ దామర్ల , తెలంగాణ సంక్షేమ కార్యక్రమాల విభాగ డైరెక్టర్‌గా చైతన్య చకిల సేవల డైరెక్టర్స్‌గా భీం సంకర్ బంగారి, సాంస్కృతిక కార్యక్రమాల విభాగ డైరెక్టర్‌గా శ్రీమతి లతా నగేష్ మీడియా విభాగ డైరెక్టర్‌గా అబ్దుల్ ఫహీం షేక్ , న్యాయ మరియు కార్యాలయ వ్యవహారాల విభాగ నిర్వహకుడిగా సత్యసాయి ప్రకాష్ సుంకు బాధ్యతలు స్వీకరించారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరూ మాతృభాషలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, గల్ఫ్ మైనారిటీ కమ్యూనిటీ తరపున అబ్దుల్లా, ఖాజా, షరీఫుద్దీన్, జాఫర్ అలీ, ఆంధ్రప్రదేశ్ ప్రవాసీయుల తెలుగు సంఘం తరపున అక్రం, చక్రి, ఉదయభాస్కర్ రెడ్డి విచ్చేసి నూతన కార్యవర్గ సభ్యులందరిని శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.



# కెనడాలో ఘనంగా దీపావళి సంబరాలు

కెనడాలో కూడా దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. టొరంటోలో భారతీయులు దుర్హం తెలుగు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపావళి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. విత్బ్య నగర ఎంపీపీ లాన్ కాయ్ ,డిప్యూటీ మేయర్ మలీహా షాహిద్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించిన డీటీసీ కార్య సభ్యులను, వాలంటీర్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంటర్ ప్రెన్యూర్ అఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైన అవంత్ సోలుషన్స్ అధినేత శ్రీనివాస్ వర్మ అట్లూరిని సత్కరించారు.

దుర్హం తెలుగు కెనడా క్లబ్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ..ఖండాంతరాలు దాటినా మన తెలుగు సంస్కృతిని ఇనుమడింప చేసేలా దీపావళి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

# ఘనంగా తొలి వార్షిక సదస్సును నిర్వహించాలి: మాటా




అమెరికాలోని తెలుగు సంఘం మన అమెరికా తెలుగు సంఘం (మాటా) వేగంగా విస్తరిస్తోంది. ఫిలడెల్ఫియాలోని ఫిల్లీ చాప్టర్ ఆధ్వర్యంలో బోర్డు సమావేశం జరిగింది. కింగ్ ఆఫ్ ప్రుశ్యాలోని క్రౌన్ ప్లాజా ఫిలిడెల్ఫియాలో మన అమెరికా తెలుగు సంఘం (మాటా) అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాటా బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటా విస్తరిస్తున్న క్రమంపై బోర్డు సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభించిన అతి తక్కువ వ్యవధిలోనే మాటా పలుచోట్ల విస్తరిస్తూ పెద్ద సంస్థగా గుర్తింపు పొందుతోంది. ఇప్పటికే 25 నగరాల్లో 3వేల కంటే ఎక్కువ కుటుంబాల సభ్యత్వాన్ని కలిగి ఉ ంది. వ్యక్తిగత సభ్యత్వ ప్రకారం చూసుకుంటే 7500కి చేరుకుంది.

అమెరికాలో వివిధ ప్రాంతాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది మాటా. కులమతాలు, ప్రాంతీయ భేదాలు లేకుండా తెలుగు వారందరినీ కలుపుకుపోవాలన్న ఉద్దేశమే సంస్థ ఇంత త్వరగా వృద్ధి చెందడానికి కారణమవుతోందని ఈ సందర్భంగా మాటా బోర్డు సభ్యులు చెప్పుకొచ్చారు.

# ఐర్లాండ్ లో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



కార్తీక మాసం సందర్భంగా ఐర్లాండ్ లోని లిమెరిక్ నగరం శివనామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకకు వందలాదిమంది భారతీయులు హాజరై దేవుడి ఆశీర్వాద ప్రసాదాలు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమాన్ని వైభవంగా జరిపించిన శ్రీ శివశక్తి కార్యవర్గ సభ్యులకు భక్తులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడు తూ ప్రపంచంలో ఎక్కడ ఉన్న మన సంస్కృతి సాంప్రదాయా లు మన భవిష్యత్తు తరాలకు తెలియజేయాలని సంకల్పంతో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగిస్తామని తెలిపారు




# టాస్-యూకే ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్-యూకే (టాస్-యూకే) ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. లివింగ్‌స్టన్‌లోని ఇన్వర్ ఆల్మండ్ కమ్యూనిటీ హైస్కూల్ ఆడిటోరియంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కాన్సుల్ జనరల్ సత్యవీర్ సింగ్ హాజరయ్యారు. సంస్థ సాంస్కృతిక కార్యదర్శి విజయ్ కుమార్ పర్రి తన ఆత్మీయ స్వాగతంతో వేడుకలను ప్రారంభించారు. సిలికాన్ ఆంధ్రా మనబడి తెలుగు విద్యార్థులు “మా తెలుగు తల్లికి” పాటను ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో చిన్నారుల నుంచి పెద్దల వరకూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని గానం, నృత్యం, నాటకాలు, వాయిద్యం వంటి విభిన్నమైన అంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పుష్య రాగ సిద్ధ సాయి హరి, దివ్యా దేవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. భారత కాన్సుల్ జనరల్ సత్య వీర్ సింగ్ మాట్లాడుతూ.. భారతీయ సాంస్కృతిక సంప్రదాయాలు, విలువలను విదేశాల్లో ఉంటూ భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సాంస్కృతిక వారసత్వం పట్ల శాశ్వతమైన నిబద్ధతను సూచిస్తూ ఎగ్జిక్యూటివ్ కమిటీ, పూర్వ ఎగ్జిక్యూటివ్ కమిటీల ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛైర్మన్ మైథిలి కెంబూరి ఈ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించగా.. ప్రాజెక్ట్స్ అండ్ విమెన్స్ సర్వీసెస్ సెక్రటరీ మాధవీలతా దండూరి సహాయ సహకారాలు అందించారు. అధ్యక్షుడు శివ చింపిరి మార్గదర్శకత్వంలో.. సాంస్కృతిక కార్యదర్శి విజయ్ కుమార్ పర్రి కార్యక్రమాన్ని రూపొందించారు. కోశాధికారి నిరంజన్ నూక, సంయుక్త కార్యదర్శి వెంకటేష్ గడ్డం ప్రవేశ ద్వారం వద్ద ఆహూతులకు స్వాగతం పలికారు. ఐటీ పీఆర్ కార్యదర్శి పండరి జైన్ పోలిశెట్టి సాంకేతిక సహకారం, పబ్లిసిటీ, ప్రత్యక్ష ప్రసారాల బాధ్యతలను చూశారు. క్రీడా శాఖ కార్యదర్శి జాకీర్ షేక్, య-ువజనసేవా కార్యదర్శి నరేష్ దీకొండ లాజిస్టిక్స్, క్యాటరింగ్ విక్రేతల సమన్వయానికి సహకరించారు. ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ కూచడి వేదికాలంకరణ బాధ్యతలను చూసుకున్నారు. అదనపు ప్రాజెక్టుల కార్యదర్శులు రాజశేఖర్ సాంబ, బాలాజీ కర్నాటి కార్యక్రమ నిర్వహణలో సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ భారతీయ కమ్యూనిటీ అసోసియేషన్లకు చెందిన గౌరవ అతిథులు కూడా పాల్గొన్నారు. టాస్-యూకే దీపావళి సంబరాలు 2023 స్కాట్లాండ్‌లోని భారతీయ తెలుగు సమాజం ఐక్యత, వైవిధ్యం, సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలిచాయి.



# ఖతార్‌లో కార్తికమాస వనభోజనాలు

కార్తికమాసంలో ఉసిరిచెట్టు కింద భోజనాలు చేసే తెలుగు సంప్రదాయాన్ని ఖతార్‌లోని ప్రవాసులూొనసాగించారు. అల్ ఖోర్ నగరంలోని అతిపెద్ద ఉద్యానవనంలో కార్తిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. నేటి తరానికి తెలుగు సంప్రదాయాలను పరిచయం చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో అలరించారు. తెలుగు వంటకాలను అరటి ఆకులో వడ్డించి, ఒకేసారి వందలమంది కుటుంబసభ్యులతో కలసి, నేలమీద కూర్చొని భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసిన ఖతార్ దేశీయులు ఎంతో అబ్బురపడ్డారనీ, తెలుగు వంటకాలు ఎంతో రుచిగా ఉన్నాయంటూ కొనియాడారని నిర్వాహకులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఆటా 2023 వేడుకలు




వచ్చే ఏడాది జూన్‌లో జరగనున్న అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఆటా) వేడుకల సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ముందస్తుగా ప్రత్యేక వేడుకలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు జయంత్ చల్లా తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వేడుకల్లో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించడం, ఆంధ్ర యునివర్సిటీలో బిజినెస్ సెమినార్, హైదరాబాద్ తెలుగు వర్సిటీలో సాహితీ కార్యక్రమాలు, బాసర ట్రిపుల్ ఐటీలో విద్యా కార్యక్రమాలు, టీహబ్‌లో సీఐఐ సంయుక్త ఆధ్వర్యంలో వ్యాపార సమావేశం, తిరుపతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

ఈ వేడుకలకోసం ఇప్పటికే ఆటా ముఖ్య నాయకులు అందరూ ఇప్పటికే ఇండియా చేరుకున్నారు. ఈ వేడుకలకు రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ను ఆటా ఉపాధ్యక్షులు జయంత్ చల్లా, కాన్ఫెడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ)తెలంగాణ ఛైర్ సి. శేఖర్ రెడ్డి, ఆటా బిజినెస్ ఛైర్ లాక్స్ చేపూరి కలుసుకుని ఆహ్వానించారు. వచ్చే జూన్ 7, 8, 9 లలో అట్లాంటా మహానగరంలో నిర్వహించబోయే ఆటా కన్వెన్షన్ కి ముందుగా ఈ ఆటా వేడుకల కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో నిర్వహించడం ఆనవాయితీ. ఈ వేడుకలకు అందరూ రావాలని వేడుకలకు ఆటా ప్రెసిడెంట్ మధు బొమ్మినేని, వైస్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా కోరారు.







| DATE | PROGRAM | LOCATION | SPONSOR |
|---|---|---|---|
| Dec 10 - Sun | Press Meet Travel to Srisailam | Hyderabad Srisailam | ATA |
| Dec 11 - Mon | Srisailam Temple Dasrshan Charity Programs: Tribal Area Villages and Schools | Srisailam Mahboobnagar | Jayanth Challa Siva Sankar Reddy |
| Dec 12 - Tue | School Program and Scholardships | Bachupalli, Medchal District | Sponsor to ATA |
| Dec 13 - Wed | RESERVED | | |
| Dec 14 - Thu | Health Care | Banswada Hospital | Satish Reddy |
| Dec 15 - Fri | Educational Programs at Basara IIIT and MOU Signing | Basar, Telangana | ATA and Venkat Ramana TGHEC |
| Dec 16 - Sat | Education Seminar | Wanaparthy | Ramakrishna Reddy, ATA BOT |
| Dec 17 - Sun | Literary Seminar | Telugu Unversity, Hyderabad | ATA |
| Dec 18 - Mon | Travel to Vizag | Travel | ATA |
| Dec 19 - Tue | Business Seminar | Andhra University, Vizag | ATA |
| Dec 20 - Wed | RESERVED | | |
| Dec 21 - Thu | Business and Industry Seminar in coordination with CII; Dinner in the Evening | T-Hub Hyderabad | ATA Confederation of Indian Industry |
| Dec 22 - Fri | Warangal. Multiple events being planned, evening dinner | Warangal | Sreedhar Kanchanakuntla |
| Dec 23 - Sat | Travel to Tirupathi | | |
| Dec 24 - Sun | Educational, Cultural Programs and Awards | Tirupathi | ATA |
| Dec 25 - Mon | Health Seminar | Continental Hospitals, Hyderabad | Dr. Sreeni Gangasani, AAPI and Dr. Guru Reddy, Continental Hospitals |
| Dec 26 - Tue | ATA Golf Day | Hyderabad Golf Club | ATA |
| Dec 27 - Wed | Mega Health Camp with Indian Medical Association | Gajwel | Dr. Yadav Reddy, MLC |
| Dec 28 - Thu | Cultural Program | Vijayawada | Bhanu Swargam KV Satyanarayana |
| Dec 29 - Fri | School Program and Scholardships | Jillalguda, Hyderabad | Jayanth Challa |
| Dec 30 - Sat | Grand Finale | Ravindra Bharathi, Hyderabad Central Court, Hyderabad | ATA |

# కాంగ్రెస్ గెలుపుతో ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో టీపీసీసీ ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా జరిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ గంప వేణుగోపాల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరిగాయి. అడ్వైజరీ బోర్డు సభ్యులు ఓరుగంటి కమలాకర్ రావు, గంగసాని ప్రవీణ్ రెడ్డిలు ఈ విజయం ప్రజలందరికి అంకితం అని, బాధ్యత యుతంగా వ్యవహారిద్దాం అని పిలుపు ఇచ్చారు.

కార్యదర్శి శ్రీధర్ నీలా సభాధ్యక్షులుగా జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో స్థిరపడ్డ డాక్టర్లు, ఇంజనీర్‌లు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొని కాంగ్రెస్ విజయ అవశ్యకతని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్ మంగళరపు, రాకేష్ బిక్కుమండ్ల సభ నిర్వహించడంలో కీలకంగా వ్యవహరించారు. మహిళ నేతలు మేరీ, సరిత మైనారిటీ నేతలు సయ్యద్, జవహర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, ప్రవీణ్, నరేష్, పాల్గొని విజయవంతం చేశారు. ఈ సంబురాల్లో సుమారు 200 మంది కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.



# సీఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా..
# తిరుమలకు కాలి నడకన ఎన్నారైలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా అమెరికా ఎన్నారైలు తిరుమల కొండను కాలి నడకన చేరుకున్నారు. రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి, రవి పొట్లూరి మరికొందరు రేవంత్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొనేందుకు అమెరికా నుండి హైదరాబాద్ వచ్చారు. వారందరూ ఇంతటి విజయాన్ని రేవంత్ రెడ్డికి అందించిన తిరుమల శ్రీనివాసుని దర్శించుకునేందుకు తిరుమల చేరుకొన్నారు.









# టాలీవుడ్‌లో సంక్రాంతి విజేత ఎవరో?

టాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టి సంక్రాంతి సినిమాలపైనే ఉంది. ఇప్పటికే 2024 సంక్రాంతి బాక్సాఫీస్ పోరు రసవత్తరంగా ఉంటుందన్న సంగతి ఆయా సినిమాల విడుదల తేదీలతో కనిపిస్తోంది. దాదాపు అరడజను సినిమాలు బరిలోకి దిగుతున్నాయి. పైగా అందులో దాదాపు ఐదు చిత్రాలు స్టార్ హీరోలవే కావడం విశేషం. దీంతో ఈ చిత్రాలన్నింటికీ థియేటర్లను ఎలా సర్దుబాటు చేస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

మహేశ్ బాబు గుంటూరు కారం, రవితేజ ఈగల్, వెంకటేశ్ సైంధవ్, నాగార్జున నా సామిరంగా, యంగ్ హీరో తేజ సజ్జా హనుమాన్ వచ్చే ముగ్గుల పండక్కు బెర్త్‌లను ఖరారు చేసుకోగా.. తాజాగా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ చిత్రం కూడా ఈ పతాకాల పండక్కే విడుదల తేదీని కన్ఫామ్ చేసుకున్నట్లు మరోసారి క్లారిటీ ఇచ్చింది.అయితే ఈ చిత్రాల్లో మహేశ్ గుంటూరు కారం అన్నింటికన్నా పెద్ద సినిమా. అలానే బాగా బజ్ ఉన్న చిత్రం కూడా. ఆ తర్వాత సైంధవ్, ఫ్యామిలీ స్టార్ చిత్రాలు కూడా మంచి అడ్వాంటేజ్, హైప్ ఉన్న చిత్రాలే. వీటికి సురేశ్ బాబు, దిల్ రాజు నిర్మాతలు కావడం వల్ల థియేటర్ల సమస్య పెద్దగా ఉండదు. ఇక రవితేజ ఈగల్ మొదట్లో సంక్రాంతికి రానున్నట్లు స్పష్టత ఇచ్చినప్పటికీ తరువాత చప్పుడు చేయకపోవడంతో వస్తుందో రాదో స్పష్టంగా తెలియని పరిస్థితి. ఒకవేళ ఇది పండగ బరిలో దిగినట్టైతే.. ఇక కొత్త చిత్రాలేమీ సంక్రాంతి బెర్త్ ను ఖరారు చేసుకోవడానికి అవకాశం ఉండదు. నాగార్జున నా సామి రంగ చిత్రం.. పండక్కి రావాలా వద్దా అనేది దాని షూటింగ్ పై ఆధారపడి ఉంటుంది. అయినా నాగ్‌కు ఈ పండగ సెంటిమెంట్ కాబట్టి.. దాదాపుగా అప్పుడే వచ్చి పైసా వసూల్ చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఫైనల్‌గా మిగిలింది 'హనుమాన్' చిత్రం. మరి స్టార్ హీరోల విపరీతమైన పోటీ మధ్య ఈ సినిమా థియేటర్లను పొందే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి.

# సలార్ చరిత్ర సృష్టిస్తుందా?

టాలీవుడ్‌లోనే కాదు...బాలీవుడ్ ఇతరరంగాల వాళ్ళు ఎంతగానో ఎదురు చూస్తున్న సినిమా సలార్. ఈ పాన్ ఇండియా మూవీలో హీరోగా ప్రభాస్ నటిస్తున్నారు. ఆయన కెరీర్‌కు ఇది చాలా ముఖ్యమైన చిత్రంగా కనిపిస్తోంది. ఎందుకంటే బాహుబలి రెండు చిత్రాల తరువాత డార్లింగ్ నటించిన రాధేశ్యామ్, ఆదిపుష్ చిత్రాలు పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కినప్పటికీ పూర్తిగా నిరాశ పరిచాయి. దీంతో తాజా చిత్రం సలార్‌తో కచ్చితంగా హిట్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభాస్‌పై పడింది. ఇక ఈ చిత్రం హీరోయిన్ శృతిహాసన్ సలార్‌పై చాలా నమ్మకం పెట్టుకున్నారు. మరో ప్రధాన పాత్రలో మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ నటించడం విశేషం. పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కిన ఇందులో తమిళ నటుడు పశుపతి కూడా కీలక పాత్రను పోషించారు. కజీఎఫ్ చిత్రం ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హొంబలే సంస్థ నిర్మిస్తోంది. నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 22వ తేదీన భారీ అంచనాల నడుమ తెరపైకి రానున్న సలార్ చిత్రం గురించి దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ ఇది ఇద్దరు మిత్రుల ఇతివృత్తంతో రూపొందించిన కథా చిత్రం అని చెప్పారు. అయితే ఆ ఇద్దరు శత్రువులుగా మారితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయన్న పలు ఆసక్తికరమైన అంశాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ కథా చిత్రం ఇదని చెప్పారు. ఇటీవల విడుదలైన చిత్ర ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. గత చిత్రం కేజీఎఫ్ ఛాయలు సలార్‌లో కనిపిస్తున్నాయనే వాదన కరెక్ట్ కాదన్నారు. ఆ చిత్రంకు సలార్ అస్సలు పోలిక ఉండదన్నారు. ఇంకా చెప్పాలంటే కేజీఎఫ్ చిత్రాన్ని రూపొందించడానికి ముందే సలార్ చిత్ర కథను రాసుకున్నానని చెప్పారు. అదే విధంగా సలార్ చిత్రానికి కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని, త్వరలోనే సీక్వెల్‌కు సంబంధించిన షూటింగ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రశాంత్ నీల్ చెప్పారు. ఈ చిత్రం రిలీజ్ కి దగ్గర పడుతుండడంతో ఆడియెన్స్ లో కూడా సాలిడ్ ఎగ్జైట్మెంట్ పెరుగుతూ వస్తుండగా ఇప్పటికే వచ్చిన ట్రైలర్ భారీ రెస్పాన్స్ ని క్లాక్ చేసింది. మరి ఈ తర్వాత సినిమా నుంచి రెండో ట్రైలర్ కూడా ఉంటుంది అని టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ ట్రైలర్ పై మరో క్రేజీ బజ్ అయితే ఇప్పుడు వినిపిస్తుంది. మొదటి ట్రైలర్ లో దేవా వెర్షన్ లో ప్రభాస్ ని విట్నెస్ చేస్తే ఇక నెక్స్ట్ ట్రైలర్ లో అయితే సలార్ గా కనిపించే ప్రభాస్ వెర్షన్ ని చూస్తామని క్రేజీ బజ్ వినిపిస్తుంది. దీనితో ఇక అది ఏ లెవెల్లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ ట్రైలర్ అయితే ఈ డిసెంబర్ 16న వచ్చే ఛాన్స్ లు ఎక్కువగా ఉన్నాయి. ఏదీ ఏమైనా ఈ సినిమా రిలీజ్ అయితే చరిత్ర సృష్టిస్తుందని ప్రభాస్ అభిమానులతోపాటు పలువురు ఎదురు చూస్తున్నారు.



ASBL LOFT

# UNPARALLELED EXCELLENCE *with* EXTRAORDINARY AMENITIES




BANQUET HALL

Luxurious living gets better with convenience



CRÈCHE

Facilities ensuring a wholesome childhood



YOGA STUDIO

Plus various other fitness studios



CLUBHOUSE

Happiness spread across 55,000 sq. ft.



STARTING AT

**₹ 1.76 Cr**

**080 471 09111**

https://asbl.in/loft TS RERA: P02400006761


"WORK FROM HOME"
PERFECTED
ASBL
LOFT
Co-working Spaces
Meeting Rooms
Networking Zone
#Future Ready
Co-working
Spaces
STARTING AT
₹1.76 Cr
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761